క్లుప్తంగా

అధికార పార్టీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

తాండూరు రూరల్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సంగెంకలాన్ మాజీ సర్పంచ్ రత్నాకర్, మరికొందరు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరగా.. వారికి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో శ్రీనివాస్‌రెడ్డి, సునీల్‌కుమార్, రవి, చింతమణిపట్నం గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు ఉన్నారు. కార్యక్రమంలో రాజప్పగౌడ్, ఉమాశంకర్, నరేందర్ రెడ్డి, వీరేందధర్‌రెడ్డిలు ఉన్నారు.

కేసీఆర్‌తోనే గుర్తింపు



ప్రచారం చేస్తున్న ఎంఐఎం నాయకులు

మోమిన్‌పేట: ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాను సారం బీఆర్ఎస్ పార్టీకే తమ మద్దతు ఉంటుందని ఆ పార్టీ నాయకులు చెప్పారు. ఆదివారం వారు టేకులపల్లిలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేసీఆర్ వలన.. ముస్లిం మైనార్టీలకు సంఘంలో ఒక హోదా లభించిందని, విద్యలో వెనుకబడిన ముస్లింల కొరకు రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. హైదారాబాద్‌లో పదేళ్ల కాలంలో ఒక్క సారి కూడా 144వ సెక్షన్ ఉపయోగించలేదన్నారు. కావున ముస్లింలు అందరూ కారు గుర్తుకే ఓటు వేసి, పార్టీ వికారాబాద్ అసెంబ్లీ అభ్యర్థి ఎమ్మెల్యే ఆనంద్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

బీసీ బిడ్డను.. ఆదరించండి

బంట్వారం: బీసీ బిడ్డనైన తనను ఆదరించాలని తాండూరు బీసీవై ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురం రాంచందర్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం నియోజకవర్గంలో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి భారత చైతన్య యువజన పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. బీసీవైని గెలిపిస్తే పేదల బతుకులు బాగుపడుతాయన్నారు. రాజ్యాధికారం రాగానే పార్టీ ప్రకటించిన పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. తాండూరు అభివృద్ధికి కృషి చేస్తానని, కావున చెరకు రైతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

పక్కాగా ఆరు గ్యారంటీలు

దోమ: కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని ఆ పార్టీ మండల నేతలు అన్నారు. ఆదివారం దోమ మండలం బొంపల్లి, దొంగ ఎన్కేపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడారు. బీఆర్ఎస్ మాయ మాటలను నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని సూచించారు. పేదల పార్టీ కాంగ్రెస్ అని, పార్టీ అధికారంలోకి వస్తే పక్కాగా ఆరు గ్యారంటీలు అమలు జరిగి, అర్హులందరికీ మేలు జరగనుందని పేర్కొన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి, పార్టీ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి టి. రామ్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ నేతలు సంజీవ్ కుమార్, చంద్రశేఖర్, రాములు, బాల్‌రాజ్, ఫిరోజ్, రమేశ్, భాస్కర్, ఉపగుంట యాదయ్య, ఉదన్‌రావుపల్లి యాదయ్య, నాగయ్య, బ్యాగరి యాదయ్య ఉన్నారు.

నేడు దీపోత్సవం

కొడంగల్ రూరల్: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మహాదేవుని ఆలయ ఆవరణలో సోమవారం సాయంత్రం కార్తీక దీపోత్సవం నిర్వహించనున్నట్లు హిందూవాహిని కొడంగల్ శాఖ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అనంతరం దీపోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

సీఎంను గద్దె దించడమే లక్ష్యం

ధారూరు: కేసీఆర్‌ను గద్దె దించడమే మా లక్ష్యమని రాష్ట్ర గిరిజన నేత రాఘవ నాయక్ అన్నారు. ఆదివారం ఆయన కాంగ్రెస్ నేతలతో కలిసి మండల గిరిజన తండాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు బీజేపీ ప్రభుత్వంతో కుమ్మక్కై, డిసెంబర్‌లో వేయాల్సిన రైతుబంధు నవంబర్‌లో వేస్తున్నారని ఆరోపించారు. రైతులకు అందాల్సిన సాగు పనిముట్లు, ఎరువులపై సబ్సిడీలు ఎత్తివేయడంపై సరికాదని హితవు పలికారు. చేతి గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. రాంపూర్‌తండా సర్పంచ్ పాండునాయక్, నాయకులు శంకర్ ఉన్నారు.



కార్తీకమాసం సందర్భంగా అనంతుడి సన్నిధిలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు - అనంతగిరి

‘హస్తం’తోనే అందరికీ లబ్ధి

- అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు
- నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్
- బీఆర్ఎస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి
- ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు



ధారూరు: ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణులు



మర్పల్లి: మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మర్పల్లి: పేదల పార్టీ కాంగ్రెస్ అని, అధికారంలోకి వస్తే అందరికీ మేలు జరుగుతుందని ఆ పార్టీ బ్లాక్–2 అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు రవిందర్‌లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వారు ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నా.. పేదల బతుకులు బాగుపడాలన్నా అది కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి, పార్టీ వికారాబాద్ అభ్యర్థి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు రాములు, మైనార్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఖలీమొద్దీన్, జిల్లా కార్యదర్శులు ప్రభాకర్, సంజీవరెడ్డి, నగేశ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు లక్ష్మారెడ్డి, రఫి, పార్టీ బీసీసెల్ మండల అధ్యక్షుడు సర్వేశ్, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రఘు, నాయకులు నర్సింహులు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అబ్రహం, హర్షవర్ధన్, కొత్లాపూర్ మాజీ సర్పంచ్ రాములు ఉన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్

ధారూరు: ఉద్యోగ నియామకాలు, నిరుద్యోగ భృతి, ఉపాధి అవకాశాలు అంటూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేశారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఆయనకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మండల పరిధి గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ ప్రకటించిన పథకాలను వివరించారు. అనంతరం మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, లేందటే మోసపోయి గోస పడతామని చెప్పారు. మూడోసారి ఎన్నికల మేనిఫెస్టోలో లేని పథకాలను ప్రజలకు వివరిస్తూ అధికార పార్టీ నాయకులు మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. వికారాబాద్‌లో దళిత కుటుంబాలకు మొత్తం దళితబంధు ఇస్తామని ప్రకటించి, మరోసారి దగా చేసేందుకు వస్తున్నారని దుయ్యబట్టారు. ఇంతవరకు ఇచ్చిన దళితబంధు వారి అనుచరులకు, అనర్హులకే ఇచ్చారని ఆరోపించారు. అమలుకు సాధ్యం కాని హామీలతో దళితులను మభ్యపెడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, తద్వారా తెలంగాణ సమాజం బాగుపడుతుందని చెప్పారు. అందుకని చేతి గుర్తుకు ఓటువేసి పార్టీ వికారాబాద్ అభ్యర్థి, మాజీమంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీరారెడ్డి, సీనియర్ న్యాయవాది పటేల్ సంపూర్ణానంద్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు మహ్మద్ బాబాఖాన్, ఇబ్రహీం, కిరణ్‌కుమార్, అమరేశ్వర్‌రావు, బుజ్జయ్యగౌడ్, అశోక్, రాఘవేందర్‌గౌడ్, అనంతయ్య పాల్గొన్నారు.

నేడు విజయశాంతి రోడ్‌షో

ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మర్పల్లి మండలంలో నిర్వహించనున్న రోడ్ షోలో కాంగ్రెస్ నాయకురాలు, ప్రముఖ నటి విజయశాంతి పాల్గొనున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రవిందర్ తెలిపారు. మండల పరిధి పంచలింగాల గ్రామం నుంచి మర్పల్లి వరకు రోడ్ షో ఉంటుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు.

బీఆర్ఎస్‌తోనే ప్రతి ఇంటా సంక్షేమం

- కేసీఆర్ హయాంలో అన్నివర్గాలకు మేలు
- ఇంటింటి ప్రచారంలో గులాబీ శ్రేణులు

పరిగి: బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని, ప్రజలు సంతోషంగా ఉన్నారని ఎంపీపీ రవిందర్‌రావు అన్నారు. ఆదివారం పరిగి మండలం మల్కయాపేట, హిర్యనాయక్‌తండాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. తెలంగాణ రాక ముందు ఎట్ల ఉండె, తరువాత ఎట్ల ఉందో ప్రజలు గమనించాలని సూచించారు. అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేశారని, అర్హులందరికీ అందే కృషి చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం అంజేస్తున్న పథకాలతో పాటు మరిన్ని కావాలంటే మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలను నమ్మి మోసపోవద్దని, కారు గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

మరోసారి ఆదరించండి

దోమ: బీఆర్ఎస్‌ను మరోసారి ఆదరించి, ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని గెలిపించాలని ఐనాపూర్ సర్పంచ్ గార్లపల్లి మల్లేశ్ అన్నారు. దోమ మండలం ఐనాపూర్ గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్.. రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ప్రజలు మరోసారి కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మధుసూదన్‌రెడ్డి, పారీ గ్రామ అధ్యక్షుడు రుక్మయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సర్కారుకు అండగా..

కుల్కచర్ల: ప్రజా సంక్షేమం కోసం నిర్విరామంగా కృషిచేస్తున్న బీఆర్ఎస్ సర్కారుకు అండగా నిలుద్దామని అల్లాపూర్ సర్పంచ్ శివిబాయి అన్నారు. కుల్కచర్ల మండలం అల్లాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ఆవాసాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, వాటి అభ్యున్నతికి పాటుపడిందన్నారు. అందుకు కృతజ్ఞతగా.. బీఆర్ఎస్ పరిగి అభ్యర్థి మహేశ్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె చెప్పారు.



పరిగి: ప్రచారంలో ఎంపీపీ రవిందర్‌రావు



దోమ: ఇంటింటి ప్రచారంలో గులాబీ శ్రేణులు

ఓటు వజ్రాయుధం

పరిగి: అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని సీఐ వెంకటరామయ్య అన్నారు. ఆదివారం పరిగి మండలం సుల్తాన్‌పూర్, నస్కల్, సయ్యాద్‌పల్లి, సమస్యాత్మక గ్రామాల్లో సెంట్రల్ ఫోర్స్‌తో కవాతు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. ఓటు వజ్రాయుధం అని, దానిని దుర్వినియోగం చేయొద్దని సూచించారు. 30న జరిగే ఎన్నికల్లో తమ హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఎవరైనా ఈసీ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరికైనా సమస్యలు ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

పేదల సంక్షేమం కాంగ్రెస్‌కే సాధ్యం



ఓటర్లకు గ్యారంటీ కార్డులను అందజేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

- ఇంటింటి ప్రచారంలో డీసీసీ ఉపాధ్యక్షుడు లాల్‌కృష్ణ
- పేదల పథకాలను మింగేశారంటూ అధికార పార్టీ నాయకులపై మండిపాటు

పరిగి: పేదల పార్టీ కాంగ్రెస్ అని, వారి సంక్షేమం మాతోనే సాధ్యమని డీసీసీ ఉపాధ్యక్షుడు లాల్‌కృష్ణ అన్నారు. ఆదివారం పరిగి మండలం రంగాపూర్, మాధారం, సయ్యాద్‌పల్లి, ఖుదావన్‌పూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అర్హులకు అందాల్సిన పథకాలను ఆ పార్టీ నాయకులే మింగేశారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేసిందని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. జాతీయ పార్టీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు మహాలక్ష్మీ పథకం, రైతులకు రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, యువ వికాసం పథకం, చేయూత ఇలా ఆరు సంక్షేమ పథకాలను అర్హులకు అందజేస్తామని వెల్లడించారు. కావున చేతి గుర్తుకు ఓటువేసి, కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతికి మోదీ కృషి

గుల్బర్గా ఎంపీ ఉమేష్ జాదవ్

కుల్కచర్ల: బీసీ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించాలని గుల్బర్గా ఎంపీ ఉమేష్ జాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మారుతి కిరణ్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ తరఫున బరిలో ఉన్న బీసీ యువకుడు కిరణ్‌ను గెలిపించాలని కోరారు. బీజేపీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తూ.. వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధి గిరిజన తండాల ప్రజలు పార్టీకి అనుకూలంగా ఉన్నారని, ఇక్కడ కిరణ్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాదరావు మాట్లాడుతూ.. పార్టీకి నియోజకవర్గంలో విశేష స్పందన వస్తుందని, ఇదే స్ఫూర్తిని 30వ తేదీ వరకు కొనసాగించి, అభ్యర్థిని గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా పధాన కార్యదర్శి ఘణపురం వెంకటయ్య, మండల అధ్యక్షుడు మైపాల్, మాజీ సర్పంచ్ జానకిరాం, ఎస్టీమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, జిల్లా కార్యదర్శి శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి హన్మంతు, బీసీమోర్చా మండల అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు ఆంజనేయులు, రాజేందర్, రాంచంద్రయ్య, భీమయ్య పాల్గొన్నారు.



కుల్కచర్ల: మాట్లాడుతున్న ఎంపీ ఉమేష్ జాదవ్

బీజేపీతోనే ప్రజాసంక్షేమం

దోమ: బీజేపీ పాలనతోనే ప్రజాసంక్షేమం సాధ్యమని ఆ పార్టీ నేతలు ముద్దం నర్సింహ, శ్రీనివాస్, మల్లేశ్, ఆంజనేయులు, నర్సింహులు అన్నారు. దోమ మండలం బొంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి కిరణ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రధాని మోదీ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. సంక్షేమ పథకాలలో దళారీ వ్యవస్థను రూపుమాపి నేరుగా లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాషాయం జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చిన్న, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక



క్రీడాకారులతో ఎస్‌జీఎఫ్ ప్రతినిధులు, కోచ్‌లు

తాండూరు టౌన్: జిల్లా స్థాయి పాఠశాల క్రికెట్ పోటీలకు తాండూరు పట్టణం సహారా క్రికెట్ అకాడమీ క్రీడాకారులు 13 మంది ఎంపికయ్యారని అకాడమీ డైరెక్టర్, కోచ్ జగన్నాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం వికారాబాద్ అనంతరెడ్డి క్రికెట్ మైదానంలో వీరిని ఎంపిక చేశారు. అండర్–17 బాలికల విభాగంలో సాయి సుదీక్ష, ఆంచల్ పండిట్, అండర్–14లో భవిష్య, అవంతిక, చైత్ర, ప్రవళిక, పవిత్ర, ప్రతీక, నందిని, సందర్శిని, అండర్–17 బాలుర విభాగంలో శివశంకర్, అరుణ్, శేఖర్ ఎంపికైనట్లు తెలిపారు. ఇందులో కోచ్‌లు, సెలెక్టర్లు, క్రీడాకారులు ఉన్నారు.

దేశానికి దారిదీపం తెలంగాణ

- సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి
- సంక్షేమ పథకం అందని ఇల్లులేదు
- ఇటువైపు చూడని రాష్ట్రం లేదు
- బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలి
- ఇంటింటి ప్రచారంలో గులాబీ నేతలు



మర్పల్లి: ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనంద్ సతీమణి సబిత తదితరులు

మర్పల్లి: ‘గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని ఏ విధంగా పాలించాయో, ఎలా దోచాయో అందరికీ తెలుసు. అందుకే తెలంగాణ పూర్తిగా వెనుకబడి ఉండేది. ప్రత్యేక రాష్ట్రం అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి రాగానే తెలంగాణ దశదిశ మారింది. బంగారు మయం అయింది. అందిరి చూపు ఇటు మరల్చి, దేశానికి దారిదీపంలా మారింది’ అని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సతీమణి సబితానంద్ అన్నారు. భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె జెడ్పీటీసీ మధుకర్, మాజీ జెడ్పీటీసీ సిగంశెట్టి శోభారాణి, ఎంపీటీసీ సంగీత, టౌన్ ప్రెసిడెంట్ గఫార్‌తో కలిసి ఆమె ఆదివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాల గురించి ఓటర్లకు వివరించారు. అనంతరం మాట్లాడారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌నే గెలిపించాలని ఆమె కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమాలతో పేద ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని వెల్లడించారు. సీఎం అమలు చేస్తున్న పథకాలు అందని ఇళ్లు లేదంటే అతిశయోక్తి కాదన్నారు. అందుకే మరోసారి బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలని అభ్యర్థించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి పార్టీ వికారాబాద్ అభ్యర్థి ఆనంద్‌ను గెలిపించాలని కోరారు. డీసీసీబీ మాజీ డైరెక్టర్ ప్రభాకర్‌గుప్తా, కోఆప్షన్ సభ్యుడు షరీఫ్, మార్కెట్ డైరెక్టర్ గౌస్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు రమేష్‌మిత్ర, నాయకులు సుధాకర్, శ్రీనివాస్, సంజీవరెడ్డి, రంగయ్య, నవీన్, భరత్, శ్రీను, నారాయణ, రవి, శ్రీనివాస్ ఉన్నారు.



దారూరు: ఈవీఎం నమూనాతో ప్రచారం చేస్తున్న గులాబీ శ్రేణులు

సంక్షేమ పథకాలే ఆనంద్‌ను గెలిపిస్తాయి

ధారూరు: బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే ఆనంద్‌ను ఎమ్మెల్యేగా రెండోసారి గెలిపిస్తాయని ఆ పార్టీ నాయకులు అన్నారు. తిమ్మానగర్, ధారూరు గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు హఫీజ్, సుధాకర్‌గౌడ్, మల్లేశంగౌడ్, రహమతుల్లాఖాన్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

మోమిన్‌పేట: మూడోసారి బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని సర్పంచుల సంఘం అధ్యక్షుడు హరిశంకర్ ధీమా వ్యక్తం చేశారు. మండల పరిధి దుర్గంచెర్వు గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధి కేవలం కేసీఆర్‌తోనే సాధ్యమని, అందుకని కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న గులాబీ శ్రేణులు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

కుల్కచర్ల: సబ్బండ వర్గాలకు సమన్యాయం జరిగి, అభ్యున్నతి చెందాలన్న లక్ష్యంతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మేధావులతో కలిసి భారత రాజ్యాంగాన్ని రూపొందించారని అంబేడ్కర్ చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుప్పలి అశోక్ కుమార్ తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడారు. బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి ప్రభుత్వాలు చేపట్టాల్సిన సంస్కరణలను అమలుచేస్తే.. సంక్షేమ ఫలాలు అందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గొడ సంఘం మండల అధ్యక్షుడు కృష్ణయ్య, చాపలగూడెం సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు రుక్కు, బాలు, అంజిలయ్య, నారాయణ, చుక్కయ్య, వెంకట్రాములు, బాబు, గోపాల్, నర్సింహులు, బిచ్చయ్య, వెంకట్, సత్యయ్య, ఎల్లయ్య, మహేశ్, జాని, శ్రీకాంత్, చందు, రవి, బాలకృష్ణ, ప్రవీణ్ ఉన్నారు.

కొత్లాపూర్‌లో..

మర్పల్లి: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మర్పల్లి మండలం కొత్లాపూర్, మర్పల్లి ఆదర్శ పాఠశాల, కస్తూర్బా బాలికల గురుకులంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగం విశిష్టత గురించి అధ్యాపక బృందం విద్యార్థులకు వివరించారు. కొత్లాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించిన వారిలో మాజీ సర్పంచ్ రాములు, జై భీం యువజన సంఘం సభ్యులు మహిపాల్, రాజు, కృష్ణ, శేఖర్, శ్రీనివాస్, ప్రకాష్, శ్రీకాంత్ ఉన్నారు.

అవ్వా.. రోహిత్ అన్నను గెలిపించాలె

పెద్దేముల్: ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఎంపీటీసీ సభ్యుడు ధన్‌సింగ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా.. ఆదివారం పెద్దేముల్ మండలం అడ్కిచెర్లలో పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ.. ఓ మహిళా ఓటరు గదువ పట్టుకొని ‘అవ్వా.. ఈ సారి కూడా తాండూరు ఎమ్మెల్యే రోహితన్నను గెలిపించాలె’ అంటూ వేడుకున్నారు. ఆయన మరోసారి అధికారంలోకి వస్తే తండాలు అభివృద్ధి చెందుతాయని చెప్పారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న గులాబీ శ్రేణులు

రేవంత్‌కు మద్దతుగా ప్రచారం

కొడంగల్: కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి విజయానికి కొడంగల్ నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉవ్వెత్తున ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి.. మద్దూరు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి కోస్గిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరగా.. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, కొడంగల్ ఇన్‌చార్జి కృష్ణారెడ్డి తదితరులు.. మున్సిపల్ పరిధి కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేశారు. చేతి గుర్తుకు ఓటు వేసి రేవంత్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



పార్టీలో చేరిన వారితో మల్లురవి, గురునాథ్‌రెడ్డి



పాత కొడంగల్‌లో ప్రచారం చేస్తున్న కృష్ణారెడ్డి



ప్రచారంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు